ధ్యాన మండప నిర్మాణానికి మంత్రి భూమి పూజ

భూమి పూజ చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, ఆగస్టు 21 : కొత్త కొండ వీరభద్రస్వామి దేవస్థానం ఆవరణలో బుధవారం ధ్యాన మండప నిర్మాణానికి రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన సోదరులు అశోక్, రవి చంద్రతో కలిసి తమ తండ్రి పొన్నం సత్తయ్య జ్ఞాపకార్థం రూ. 20లక్షలతో ఈ ధ్యాన మండపాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్‌రావు, అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, రమేశ్, వినయ్, వీరభద్రయ్య, శరత్‌చంద్ర, శివ కుమార్, శ్రావణ్, గురుప్రసాద్ పాల్గొన్నారు.

బాలుర వసతి గృహం ప్రారంభం

హాస్టల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాయిని

నయీంనగర్, ఆగస్టు 21 : గ్రేటర్ వరంగల్ 57వ డివిజన్ అశోక్ కాలనీలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) బీఎస్సీ నిధులతో నిర్మించిన పోస్ట్‌మెట్రిక్ కాలేజీ బాలుర వసతి గృహాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

హనుమకొండ : నగరంలోని 60వ డివిజన్ వడ్డేపల్లి, టీచర్స్ కాలనీలో రూ.35లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల అభీష్టం మేరకు మరో రూ. 20లక్షలు కేటాయించి పనులను వేగవంతం చేయాలని కోరారు. అనంతరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రవికిరణ్

శాయంపేట, ఆగస్టు 21 : బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని మాందారిపేటకు చెందిన తాటికొండ రవికిరణ్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ బుధవారం ప్రకటించారు. గతంలో ఆయన బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా రెండు సార్లు, వరంగల్ నాలుగో డివిజన్ ఇన్‌చార్జిగా, భూపాలపల్లి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్‌గా పనిచేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిసత్యపాల్ రెడ్డి, గజ్జల ప్రేమేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S.NO. 3817 OF 2022
(Old O.S.NO. 482 OF 2018)
Between:-
Madishetty Chakrapani ...Plaintiff
And
Billa Dharma Reddy & others ...Defendants

NOTICE

To
1. Tikka Vijay Kumar S/o Veera Somaiah, Aged: 47 Years, (D-3) Occu: Agriculture, R/o H.No.2-2-40, Naimnagar, Hanamkonda, Warangal City & Dist.,
2. Balagoni Rajesh Khanna S/o Rajamogil, Aged: 35 Years, (D-4) Occu: Business, R/o H. No.4-3, Vangapahad Village, Hasanparthy Mandal, Warangal Dist.,

Please take notice that the above suit filed by the plaintiff Madishetty Chekrapani against you for the relief of injunction decree in O.S.NO. 3817 of 2022 (Old O.S.No. 482 of 2018) on the file of the Principal Junior Civil Judge at Hanumakonda is posted on 23-8-2024 for your appearance. Therefore, you are hereby required to appear on 23-8-2024 at 10.30 a.m., either in person or through an Advocate before the Hon'ble Court, failing which, exparte orders will be passed against you.
//BY ORDER OF THE COURT//
Sd/- **P. LAXMINARAYANA,** Advocate
H.No.1-7-1343, Road No.6,
Advocates Colony, Balasamudram, Hanumakonda
Cell No: 9390105145

మహిళలు స్వయంశక్తితో ఎదగాలి : డీఆర్‌డీవో

దామెర, ఆగస్టు 21 : మహిళలు స్వయంశక్తితో ఎదగాలని డీఆర్‌డీవో నాగపద్మజ సూచించారు. మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా ఏర్పాటు చేసిన పాల ఉత్పత్తుల కేంద్రాన్ని ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకుంటూ కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళలు ఐక్యంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏపీఎం జాన్సీ, అల్లం కల్యాణి, సంకీర్తన పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

CHANGE OF NAME
I, **Syed Rafeeq Ahmed** s/o **Syed Habeeb Ahmed**(New NAME) now lately called **Syed Rafeeque Ahemed** S/o **Syed Habeeb Ahmed**(Old Name)and resident of H.NO.11-23-2230, L B Nagar, Warangal, TS do herebysolemnly declare.

బోర్‌వెల్స్
★అశోక్ బోర్‌వెల్స్-8 1/2, 4 1/2 బోర్లు బావిలో సైడు, నీలువు బోర్లు వేయబడును. పాతబోర్లు ప్రెసింగ్, రీబోర్ చేయబడును. హన్మకొండ, మడికొండ. సంప్ర॥ కె.అశోక్ సెల్: 9010735264
NTW-00000

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK SEPTIC TANK CLEANING AND REPAIRING
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

PLOT FOR SALE
★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రైతు రుణ మాఫీ కోసం పోరాటం

- నేడు ఏకశిలా పార్కు వద్ద ధర్నా
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ : మాట్లాడుతున్న దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, ఆగస్టు 21 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం పోరాటం కొనసాగిస్తామని పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు బుధవారం బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులందరికీ రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో గురువారం బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ స్మృతి వనం (ఏకశిలా పార్కు) వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులను రాజు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్లపాలు చేస్తోందని ఆరోపించారు. రైతు రుణ మాఫీ పూర్తిగా చేస్తామని చెప్పి ఎన్నికల్లో లబ్ధి పొందిన కాంగ్రెస్ ఇప్పుడు కొంత మందికే చేసి మోసం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రుణ మాఫీ పూర్తి అయిందని అంటుంటే మంత్రులు ఇంకా చెయ్యలేదు అంటున్నారంటే, కాంగ్రెస్ పార్టీ ఉద్దేశం ఏమిటో అర్థం అవుతుందన్నారు. కల్లోల కాంగ్రెస్ రైతులను ఆగం చేస్తోందని విమర్శించారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణ మాఫీ అయ్యేవరకు బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. రైతుబంధు నిధులకు అతీగతీ లేదని అన్నారు. రైతులకు బోనస్ విషయంలోనూ కాంగ్రెస్‌వి బోగస్ మాటలే అయ్యాయని విమర్శించారు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు ప్రభుత్వంపై పోరాటంలో కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ సుధీర్ కుమార్, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేశ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, రవీందర్‌రావు, వెంకన్న, రాకేశ్ యాదవ్ పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి..

పరకాల : రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ఎలాంటి షరతులు తేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ప్రతి మండల కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం చేపడుతామని, పట్టణంతో పాటు పరకాల, నడికూడ మండలాల బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ నేతలు తరలిరావాలి..

శాయంపేట : రుణమాఫీపై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుకు నిరసనగా గురువారం నిర్వహించనున్న ధర్నాకు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శాయంపేటలో ధర్నా నిర్వహించనున్నామని, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైయ్యే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

దవాఖానల్లో బయోమెట్రిక్‌తో హాజరు నమోదు చేయాలి : కలెక్టర్

హనుమకొండ, ఆగస్టు 21 : ప్రభుత్వ దవాఖానల్లో డాక్టర్లు, సిబ్బంది బయోమెట్రిక్ యంత్రాల ద్వారా హాజరు నమోదు చేసుకొని ఆ వివరాలను గ్రూపులో అప్డేట్ చేయాలని కలెక్టర్ ప్రావీణ్య దవాఖానల సూపరింటెండెంట్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో దవాఖాన నిర్వహణపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి బెడ్లు, వార్డులకు నంబర్లు వేసి పేషంట్ల వివరాలను దవాఖాన ముందు బోర్డులపై ప్రదర్శించాలన్నారు. తాగునీరు, శానిటేషన్, విద్యుత్, జనరేటర్లు, ప్లంబింగ్, డీజిల్ వాడకం, సీవరేజీకి సంబంధించిన రిజిస్టర్లను నిర్వహించాలని, వాటిని సూపరింటెండెంట్లు ప్రతి రోజు లేదా రెండు రోజులకు ఒకసారి తనిఖీ చేయాలని ఆదేశించారు. వార్డుల్లో లైట్లు, ఫ్యాన్లు ఇతర మరమ్మతుల వివరాలను నమోదు చేయాలన్నారు. నిధులు సక్రమంగా వినియోగించాలని, మంజూరైన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి దవాఖానలో రాజీవ్ ఆరోగ్యశ్రీలో నమోదైన వ్యాధుల వివరాల లిస్టులను ఉంచాలని అధికారులను ఆదేశించారు. దవాఖాన అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసి తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలన్నారు. టీబీ దవాఖానకు అంబులెన్స్ కోసం ప్రతిపాదనలు పంపాలన్నారు. పేషంట్లకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు ఓపికతో పరీక్షించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలుపాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవోలు నారాయణ, వెంకటేశ్, డీఎంహెచ్‌వో లలిత పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరు..

నేషనల్ హైవే భూసేకరణ అంశంపై అంబేద్కర్ సచివాలయం నుంచి అటవీ పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం 1,195 మంది రైతులకు సంబంధించిన 141 హెక్టార్ల భూమిని గుర్తించామని, ఇందులో 118 హెక్టార్ల భూమిని హైవే అథారిటీకి ఇచ్చామన్నారు. 23 హెక్టార్ల భూమికి సంబంధించి కోర్టులో రెండు కేసులు ఉన్నాయని తెలిపారు. 38 మంది రైతులకు అర్బిట్రేషన్ ఆర్డర్స్ జారీ చేశామన్నారు. ఇప్పటి వరకు భూసేకరణకు సంబంధించి రైతులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించామని తెలిపారు. నిర్ణయించిన ధరకు రైతులు ఒప్పుకోలేదని, రైతులతో మరోసారి సమావేశం నిర్వహించి భూసేకరణ పనులను పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.

అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

కోమల్‌రెడ్డి (ఫైల్)

ఎల్కతుర్తి, ఆగస్టు 21 : మండల కేంద్రానికి చెందిన రైతు గోరంటాల కోమల్‌రెడ్డి (51) అనారోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎల్కతుర్తి ఎస్సై రాజ్‌కుమార్ చెప్పిన వివరాల ప్రకారం... కోమల్‌రెడ్డి రెండేళ్లుగా ఫిష్టులా వ్యాధితో బాధపడుతున్నాడు. ఎన్ని దవాఖానల్లో చూపించినా నయం కాలేదు. నొప్పి ఎక్కువైనప్పుడు భరించలేక పోతున్నానని, తనకు చనిపోవాలని ఉందని కుటుంబసభ్యులతో చెప్పుండేవాడు. అనారోగ్యానికి తోడు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో ఈ నెల 19న పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. గమనించిన చుట్టుపక్కల వారు కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వరంగల్ ఎంజీఎం దవాఖానకు, తర్వాత ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం రాత్రి కోమల్‌రెడ్డి మృతి చెందాడు. భార్య దేవేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పెద్ద చెరువులో మృతదేహం

హసన్‌పర్తి, ఆగస్టు 21 : హసన్‌పర్తిలోని పెద్ద చెరువులో బుధవారం మృతదేహాన్ని గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తి సుమారు రెండు రోజుల క్రితం చెరువులో పడి మృతి చెంది, శరీరం ఉబ్బి ఉందని సీఐ చేరాలు తెలిపారు. నలుపు కలర్ షర్ట్, ముఖానికి లేత ఆరెంజ్ కలర్ దస్తీ మాస్క్ వలే కట్టి ఉందని, ఆచూకీ తెలిసిన వారు 8712685124, 8712685015, 8172685097 నంబర్లకు సమాచారం అందించాలని సీఐ కోరారు.

దొంగకు రిమాండ్

ఎల్కతుర్తి, ఆగస్టు 21 : మండలంలోని దండేపల్లికి చెందిన కోదాటి ప్రమీల ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో నిందితుడిని రిమాండ్ చేసినట్లు ఎల్కతుర్తి సీఐ పులి రమేశ్ తెలిపారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో మాట్లాడుతూ.. ఈ నెల 2న గ్రామానికి చెందిన ప్రమీల కుటుంబసభ్యులు ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఇదే అదనుగా భావించిన గ్రామానికి చెందిన నాయినేని కనకారావు ఇంట్లోకి చొరబడి 7 తులాల బంగారంతో పాటు రూ. 15వేలను దోచుకెళ్లాడు. ఇంటికి వచ్చి చూసే సరికి వస్తువులు చిందరవందరంగా ఉండడం, బంగారం, డబ్బులు మాయం కావడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై గోదారి రాజ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో కనకారావు దొంగతనానికి పాల్పడ్డాడని తేలడంతో అతడిని విచారించి బంగారం, నగదును స్వాధీనం చేసుకొని బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. కేసును త్వరగా చేధించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య, ఎస్సై రాజ్‌కుమార్, సిబ్బంది కృష్ణమోహన్, భాస్కర్, మల్లేశ్, సదానందం, రాజయ్య, రాజు, నిరంజన్‌ను సీఐ అభినందించారు.

గంజాయి విక్రేత అరెస్టు

నయీంనగర్, ఆగస్టు 21 : గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని కేయూసీ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ సంజీవ్ కథనం ప్రకారం.. చింతగట్టు క్యాంప్ కెనాల్ వద్ద మంగళవారం రాత్రి ఎస్సై రవీందర్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో జగిత్యాలకు చెందిన కాసాల మణికంఠ అనుమానాస్పదంగా తిరుగుతుండడాన్ని గమనించి అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా, మణికంఠ తన స్నేహితుడు మారంపల్లి జాక్‌తో కలిసి భద్రాచలం నుంచి గంజాయి కొనుక్కొని వచ్చినట్లు వివరించాడు. అతడి వద్ద నుంచి 4.6 కిలోల గంజాయితో పాటు రూ.1.16లక్షలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

నయీంనగర్, ఆగస్టు 21 : కేయూసీ పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. పెగడపల్లికి చెందిన గాంధారి భవానీ అదే గ్రామానికి చెందిన సంగోజు వంశీకృష్ణ ఫిబ్రవరిలో ప్రేమ వివాహం చేసుకుని హైదరాబాద్‌లో ఉంటున్నారు. అయితే వంశీకృష్ణ తండ్రి ఇటీవల మరణించగా వచ్చారు. వంశీకృష్ణ కుటుంబ సభ్యులు భవానీని కులం పేరుతో దూషిస్తూ, నానా ఇబ్బందులకు గురి చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు హనుమకొండ ఏసీపీ కొత్త దేవేందర్ గ్రామంలో విచారణ చేపట్టి, సంగోజు శివ, మౌనిక, మణికంఠ, అఖిల, ఐలపురం నిరంజన్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. ఆయన వెంట ఎస్సై రవీందర్ ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో కుళ్లిన కోడిగుడ్లు..

గుండ్లసింగారంలోని అంగన్‌వాడీలో కుళ్లిన గుడ్లు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 21 : బాలింతలు, గర్భిణుల, చిన్న పిల్లలకు హనుమకొండ గుండ్లసింగారంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సరఫరా చేసే గుడ్లు పూర్తిగా కుళ్లిపోయి, పాడైపోతున్నాయని, వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. పౌష్టికాహారం అందించడం కోసం సరఫరా చేసే గుడ్లల్లో నాణ్యత లోపిస్తున్నదని, నాసిరకమైన వాటిని సరఫరా చేయడం వల్ల అవి తొందరగా పాడై దుర్వాసన వస్తున్నదని, వాటి సైజు, పరిమాణం చాలా చిన్నగా ఉంటుందని, వీటిని సరఫరా చేసే సంస్థ, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. కుళ్లిపోయిన గుడ్ల గురించి సంబంధిత సెంటర్ల నిర్వాహకులను అడిగితే మేమేం చేయాలని సమాధానం చెబుతున్నారని, దీనిపై వెంటనే విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

రైతులకు త్వరగా కొత్త రుణాలు ఇవ్వాలి

టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

హనుమకొండ, ఆగస్టు 21 : రుణమాఫీ-2024 కింద లబ్ధిపొందిన రైతులకు త్వరితగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్(టెస్కాబ్) మార్నేని రవీందర్‌రావు అన్నారు. బుధవారం రాష్ట్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల సీఈవోలు, సిబ్బందితో మార్నేని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన రైతుల రుణాలను ప్రభుత్వానికి సమర్పించడంలో అలసత్వం పదర్శించిన సంఘాల సిబ్బందిని బాధ్యులను చేయాలని, సంబంధిత డీసీవోలకు సమాచారం ఇవ్వాలని బ్యాంకు సీఈవోలను ఆదేశించారు. ప్రతి సంఘాన్ని సందర్శించి ఋణ మాఫీ పొందిన రైతులకు వీలైనంత త్వరగా రెన్యువల్ చేయాలని, తద్వారా రైతులు ఇబ్బందులు తలెత్తకుండా వానాకాలం సాగు చేస్తారన్నారు. రికవరీ, పాలసీ మార్గదర్శకాలు, విద్య రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, బంగారంపై రుణాలు, డిపాజిట్స్‌పై సమీక్షించారు. సమావేశంలో టెస్కాబ్ సీజీఎం జ్యోతి, జీఎం సురేఖ పాల్గొన్నారు.

ఇన్నోవేటర్ గణేశ్‌కు ఎస్‌డీజీ లీడర్‌షిప్ అవార్డు

ఐనవోలు, ఆగస్టు 21 : సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ లీడర్‌షిప్(సుస్థిర అభివృద్ధి లక్ష్యం) అవార్డును ఇన్నోవేటర్ యాకర గణేశ్ అందుకున్నారు. మండలంలోని నందనం గ్రామానికి చెందిన గణేశ్ సంస్కార్ టాయ్‌ని తయారు చేసి 'గుడ్ టచ్.. బ్యాడ్ టచ్'పై సుమారు 5 వేల మందికిపైగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీంతో వీవ్ మీడియా ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ, ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ గణేశ్‌ను అవార్డుకు ఎంపిక చేసింది. టీహబ్, ఐటీ, పర్యాటక శాఖ సహకారంతో మంగళవారం వీ హబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో టీహబ్ సీఈవో మహంకాళి శ్రీనివాస్ రావు, వీ హబ్ సీఈవో సీత పల్లచోల్ల, టీవర్క్స్ సీఈవో జోగిందర్, సీబీఎస్ ఫోరం వ్యవస్థాపకుడు అమర్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా గణేశ్ సంస్థ వ్యవస్థాపకులు కొప్పుల వసుంధరకు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాల బైఫర్‌కేషన్ కోసం అడిషనల్ డైరెక్టర్‌కు వినతి

ఐనవోలు, ఆగస్టు 21 : ఒంటిమామిడిపల్లి జడ్పీ పాఠశాల బైఫర్‌కేషన్ కోసం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ లింగయ్యకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. తాత్కాలిక కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్, సలహాదారు ఎండీ రఫీ, గిరుక రాజు, శ్రీనివాస్ ఉన్నారు.

బస్టాండ్ ఎదుట ధర్నా

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 21 : ఎస్సీ ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ హనుమకొండ బస్టాండ్ ఎదుట ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.

ప్రతిభ చూపిన అధికారులకు అవార్డులు

హనుమకొండ, ఆగస్టు 21 : ఎన్పీడీసీఎల్ పరిధిలో వివిధ పారామీటర్లలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన అధికారులకు బెస్ట్ పర్ఫార్మన్స్ ఆఫ్ ది మంత్ పేరిట ఏప్రిల్ నుంచి జ్ఞాపికలను అందజేస్తున్న ట్లు హనుమకొండ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెలా ఉత్తమ పనితీరు, ఉత్తమ ఇంప్రూవర్స్ అవార్డులను ప్రతిభావంతులైన అధికారులు, సిబ్బందికి సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ప్రకటిస్తున్నారని పేర్కొన్నా రు. సప్లయ్ మెయింటనెన్స్, డీటీఆర్ నివారణ నిర్వహణ, వినియోగదారులందరికీ సత్వర సేవ, ఎనర్జీ ఆడిట్, వర్క్ ఆర్డర్ల క్యాపిటలైజేషన్, రెవెన్యూ వసూళ్లు తదితర పారామీటర్ల ఆధారంగా మెరుగైన పనితీరు కనబరిచిన వారిని ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.

స్కాలర్‌షిప్‌ను వినియోగించుకోవాలి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 21 : జిల్లాలోని దివ్యాంగ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్, టాప్‌క్లాస్ ఎడ్యుకేషన్ పథకంలో భాగంగా నేషనల్ స్కాలర్‌షిప్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఫ్రెష్, రెన్యూవల్‌కు దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా సంక్షేమ శాఖాధికారి రాజమణి తెలిపారు. https://depwd.gov.in/, https://scholarships.gov.in/లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రీ మెట్రిక్‌కు 9, 10 తరగతులు చదువుతున్న వారు అర్హులని, దరఖాస్తు చేసుకునేందుకు 31 చివరి తేదీ అని, పోస్ట్‌మెట్రిక్‌కు 11, 12 తరగతులు చదువుతున్న వారు అర్హులని, టాప్‌క్లాస్ ఎడ్యుకేషన్‌కు డిగ్రీ, పీజీ లేదా డిప్లొమా చదువుతున్నవారు అర్హులని, వీటి దరఖాస్తుకు అక్టోబర్ 31 చివరి తేదని తెలిపారు. అర్హులైన విద్యార్థులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

కేజీబీవీలో మార్చుకునేందుకు అవకాశం

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 21 : హనుమకొండ జిల్లా పరిధిలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఉన్న స్పెషల్ ఆఫీసర్స్, పీజీసీఆర్టీ, సీఆర్టీ, పీఈటీ, ఏ